Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
4-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 135

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

రైల్‌రోకో కేసు కొట్టివేత

## ఉరుములు, మెరుపులు... అధిక ఉష్ణోగ్రతలు!

రాష్ట్రంలో భిన్న వాతావరణం

మరో రెండు రోజులు ఇదే పరిస్థితి

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి

2లో

## దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు

మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు



# ఏనులు ఆపేయండి

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీం స్టే

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు స్టే.. కేసును సుమోటోగా తీసుకున్న ధర్మాసనం..

వందల ఎకరాల్లో చెట్లను కొట్టేస్తారా? అంత అత్యవసరం ఏమొచ్చింది?

కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తీసుకున్నారా?..అన్న జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి

తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పనులు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

తమ ఉత్తర్వుల్లో ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని స్పష్టీకరణ

కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం.. 16కు వాయిదా



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.

- మిగతా 2వ పేజీలో



# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్

బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది

# వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం

పల్లె నిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి

కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో సిఎం చంద్రబాబు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు.

- మిగతా 2వ పేజీలో




2లో

# హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు

మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం




2లో

# పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

ఇక ఉచితంగా నామినీ చేర్పులు,మార్పులు

న్యూఢిల్లీ,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ): ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

ముగిసిన ఇరుపక్షాల వాదనలు

తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం





## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోదీ

- మిగతా 2వ పేజీలో

## మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు

ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం

దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత

అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ

9లో

# పనులు ఆపేయండి

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములంటే ప్రజలవి.. సీఎం ధర్మకర్త మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిపోయి..ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే కుదరదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ధీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య స్ఫూర్తి అని కేటీఆర్ తెలిపారు. నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వానికి నిదర్శనమని ఉద్ఘాటించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని కేటీఆర్ అన్నారు.

# పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

# వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు.ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు- చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు- తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరఫున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరఫున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట.. రైల్‌రోకో కేసు కొట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్3 : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## దొంగహామీలో ప్రజలను మోసం చేశారు: హరీష్

హైదరాబాద్,ఏప్రిల్3 : దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు- చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు-, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. అయితే లూటీ- లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ- పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు-న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు..

# ఉరుములు, మెరుపులు...అధిక ఉష్ణోగ్రతలు!

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం: రాష్ట్రంలో గురువారం భిన్న వాతావరణం కనిపించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. అదే సమయంలో ఎండ ప్రతాపాన్ని చూపించింది. రానున్న రెండు రోజులు కూడా రాష్ట్రంలో ఇదే విధంగా భిన్న వాతావరుణ పరిస్థితులు నెలకొననున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. ఉత్తర కోస్తాంధ్ర, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది సముద్ర మట్టానికి 0.9 కిమీ ఎత్తులో విస్తరించి ఉంది. దీంతో పాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక మీదుగా లోతట్టు ప్రాంతాల్లో గాలుల కలయిక ప్రాంతం ఏర్పడింది. ఈ కారణంగా సముద్రం నుంచి తేమ గాలులను తీసుకువస్తుండటంతో.. అకాల వర్షాల ప్రభావం రాష్ట్రంపై కనిపిస్తోంది. ఉపరితల ఆవర్తనం, గాలుల ప్రభావంతో..శుక్రవారం, శనివారం ఉదయం వరకూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. రాత్రి సమయంలో రాయలసీమలో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని విశాఖలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. అనంతపురం, కర్నూలు, సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలకు ఆస్కారం ఉందన్నారు. చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడతాయన్నారు. రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో వానలు ఉంటాయనీ..గంటకు 30%-%40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. ఉత్తరాంధ్ర తీరప్రాంతాల్లో ఎండల తీవ్రత కొనసాగుతుందని చెప్పారు. 5వ తేదీ నుంచి ఎండల తీవ్రత గరిష్టంగా ఉంటుందున్నారు. సాధారణం కంటే 3%-% 5 డిగ్రీలు అధికంగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలి :జేఏసీకమిటీ డిమాండ్

**మహేశ్వరం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు100 బైకులతో భారిర్యాలీ**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ సభను గురువారం ఏర్పాటు చేశారు.మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ వత్తుల రఘుపతి ఆధ్వర్యంలో ఫూచర్ సిటీ జేఏసీ కమిటీ భవిష్యత్తు కార్యచరణ కొరకు ముఖ్య సమావేశం నిర్వహించరు, జేఏసీ కమిటీ చైర్మన్ ఒత్తుల రఘుపతి మాట్లాడుతూ..సోమవారం మహేశ్వరం నుండి మొదలుకొని కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు,అందులో భాగంగా ప్రతి గ్రామం నుండి దాదాపుగా 50 నుంచి100 బైకులు వచ్చేలా ఏర్పాటు చేసుకొని కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో కర్నాటి



మనోహర్,యాదగిరి,చంద్రయ్య , అంధ్య నాయక్, యాదగిరి గౌడ్, రాజు నాయక్, దత్తు నాయక్, పాండు నాయక్, కంది రమేష్, సెవ్య, నరసింహ,పాండు నాయక్, బి నరసింహ యాదవ్, కాకి ఈశ్వర్, జంగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

# వెట్టి చాకిరిలో ప్రైవేట్ టీచర్లు

**సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు కోరుతున్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యింది. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యంచేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అంటున్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేలరూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుం టున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కల్గిన ప్రతి ఒక్కరికీ ఐదు కిలోల బియ్యం మూడు సంవత్సరాల నుంచి ఉచితంగా అందిస్తోంది నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం' అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనారిటీ మోర్చానాయకుడు ముహ్మద్ నయీమ్ అన్నారు. మామిడిపల్లి గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా బీజేపీ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 2.80 కోట్ల పేద ప్రజలకు లబ్ధిచేకూరుతుందన్నారు. కేంద్రప్రభుత్వం సుమారు 56 శాతం బరిస్తోందన్నారు.

# నెరవేరబోతున్న దశాబ్దాల కల

**అడవుల జిల్లాల్లో ఎయిర్‌పోర్టు**

**పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్**

**బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా



అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానికం. ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు. 1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని %ఞూఖీ% ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్టైంది. 2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్కంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయిసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.

## 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే

**సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి.. మాజీమంత్రి హరీష్ రావు**



హైదరాబాద్,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

**అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది**

**డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఎడిటోరియల్



# ‘విముక్తి’ తీరుతెన్నులెలా?!

‘అమెరికా విముక్తి దినం’గా ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన రోజు రానేవచ్చింది. ఇన్నాళ్లూ ‘అన్యాయమైన సుంకాల’తో ‘అధ్వాన్నమైపోయిన’ అమెరికాకు ఏప్రిల్ 2 (బుధవారం) నుంచి విముక్తి లభించి, లక్షల కోట్ల డాలర్లు ఆర్జించి పెట్టగల ప్రతి సుంకాల మోత మోగబోతున్నదని దేశ ప్రజలను ఆయన ఊరిస్తున్నారు. విలక్షణమైన ప్రకటనలతో ఏకకాలంలో తన భక్త గణాన్నీ, ప్రత్యర్థులనూ రంజింపజేయటం ట్రంప్ ప్రత్యేకత. అయితే ఆయన విధించబోయే సుంకాల రంగు, రుచి, వాసన ఆ రెండు వర్గాలకూ అంతుబట్టడం మాట అటుంచి... కొమ్ములు తిరిగిన ఆర్థికవేత్తల అవగాహనకే అందటం లేదు. ట్రంప్ చర్య వల్ల ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుతుందని మాత్రం ఆర్థికవేత్తలు జోస్యం చెబుతున్నారు. ఆడం స్మిత్, డేవిడ్ రికార్డో వంటి 18, 19 శతాబ్దాల నాటి స్వేచ్ఛా మార్కెట్ ఆర్థికవేత్తల ఆలోచనల్నించి బయటికొస్తేనే ట్రంప్ అర్థమవుతారని ఆర్థిక నిపుణులు కొందరి వాదన. ట్రంప్ ఒక మాట మీదవుంటే కాస్తయినా అర్థమయ్యే వారు. కానీ ఆయన రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఒకసారి మిత్ర దేశాలకైనా, వేరే దేశాలకైనా ఒకటే నిబంధన అంటారు. మరోసారి తద్విరుద్ధంగా మిత్ర దేశాలతో చర్చించి పరిష్కరించుకుంటామంటారు. ఆ మాటెలావున్నా తొలిసారి అధ్యక్షుడైనప్పుడు 2018%-%19 మధ్య ట్రంప్ చైనాపై విధించిన ప్రతి సుంకాల ప్రభావం ద్రవ్యోల్బణంపై పెద్దగా లేదుగనుక, ఇప్పుడూ ఉండకపోవచ్చని కొందరి మాట.ట్రంప్ ప్రకటించబోయే ప్రతి సుంకాల తీరుతెన్నులెలావుంటాయో ఆయన సన్నిహిత సలహా దారులకు సైతం ఇంతవరకూ తెలియదు. ప్రతి సుంకాలు మధ్యస్థంగా, పరస్పరం చర్చించి పరిష్క రించుకునే విధంగా ఉంటాయని అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్ గత నెలలో తెలిపారు. కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలతో విడివిడిగా చర్చించి ఒప్పందానికొస్తామని అన్నారు. మన వంతుగా ఎలాంటి చర్యలుంటాయో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు. కానీ భారత్ తరఫున ట్రంప్ ఇప్పటికే ఒకటి రెండు ప్రకటనలు చేశారు. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించటానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ పక్షం రోజులనాడు చెబితే దానిపై విపక్షాలు పార్లమెంటులో ప్రభుత్వాన్ని నిలదీశాయి.

ఇంతవరకూ ఆ విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని, అమెరికాకు చెప్పింది కూడా లేదని ప్రభుత్వం వివరించింది. మంగళవారం మరోసారి ఆయన అదే తరహాలో మాట్లాడారు. భారత్ గణనీయంగా సుంకాలు తగ్గించబోతున్నట్టు ‘కొద్దిసేపటి క్రితమే’ తనకు సమాచారం అందిందన్నారు. దీనిపై మన ప్రభుత్వం స్పందించలేదు. కానీ యూరప్ నుంచి అమెరికాకు పెను సవాల్ ఎదురుకాబోతున్నదని యూరోపియన్ యూనియన్ (ఈయూ) చేసిన ప్రకటన సూచిస్తోంది.

‘అమెరికా ప్రతి సుంకాలు ఏ స్థాయిలోవున్నాయో తెలిసిన వెంటనే ఏం చేయాలన్న అంశంలో పకడ్బందీ ప్రణాళిక సిద్ధమైంద’ని ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయన్ తెలియజేశారు. యూరప్ నుంచి వచ్చే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై 2,800 కోట్ల డాలర్ల మేర సుంకాలు విధించినట్టు గత నెలలో ట్రంప్ ప్రకటించిన వెంటనే, ఆ దేశం నుంచి దిగుమతి చేసుకునే మోటార్ సైకిళ్లు, బోట్లు, మద్యం వగైరాలపై ఈయూ సైతం భారీ సుంకాలు విధించింది. అయితే అదే సమయంలో అమెరికా నుంచి వచ్చే కార్లపై 2.5 శాతం మేర సుంకాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. అమెరికా%-% ఈయూల మధ్య వార్షిక వాణిజ్యం లక్షన్నర కోట్ల డాలర్లు. యూరప్‌తో సాగుతున్న వాణిజ్యంపై అమెరికాలో 10 లక్షల ఉద్యోగాలు ఆధారపడివున్నాయి.

ఈ ‘విముక్తి’ సుంకాల రగడ పర్యవసానంగా మనతోపాటు అమెరికా, యూరప్, లండన్, జపాన్, హాంకాంగ్ తదితర ప్రపంచమార్కెట్లన్నీ పల్టీలు కొడుతున్నాయి. అన్నిచోట్లా అమెరికా షేర్లు పతనమవుతున్నాయి. చాలామంది ఈ సుంకాలెలా ఉండబోతున్నాయో తెలిసేవరకూ వేచి చూసే ధోరణిలో ఉండబట్టి కొంత నిలకడ కనబడుతోంది. కానీ ట్రంప్ అన్నంతపనీ చేస్తే ప్రపంచ మార్కె ట్లకు బుధవారం శాపగ్రస్త దినం కావడం ఖాయం. సుంకాలు పెంచటంవల్ల అమెరికాకు దిగుమ తయ్యే సరుకుల ధరలు ఆకాశాన్నంటుతాయి.

ఏటా అమెరికా 3 లక్షల కోట్ల డాలర్ల సరుకును దిగు మతి చేసుకుంటుంది. సరుకుతో నిమిత్తం లేకుండా అన్నిటిపైనా 20 శాతం అదనంగా సుంకం విధి స్తామని ట్రంప్ చెబుతున్నారు. ఈ లెక్కన ఏటా 60,000 కోట్ల డాలర్ల ఆదాయం లభిస్తుంది. కానీ ఈ భారాన్ని చివరకు దేశ పౌరులే మోయాల్సివుంటుందని, అది భారమవుతుందని ట్రంప్ గ్రహించటం లేదు. ఇప్పటికే జీవనవ్యయం పెరిగి, బ్యాంకుఖాతాలు ఖాళీ అవుతూ, ఉద్యోగాలు కోల్పోయే స్థితి వుండగా, ప్రతి సుంకాలతో ఇది మరింత విషమిస్తుంది. మాంద్యం ముంచుకొస్తుంది.

అమెరికా ఆర్థిక వ్యవస్థను సుస్థిరపరుస్తానని, ఉద్యోగాల విషయంలో శ్వేతజాతి అమెరికన్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుతానని ట్రంప్ ఇచ్చిన హామీని నమ్మి జనం ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కానీ అందుకు విరుద్ధంగా అమలులో ఉన్న అంతర్జాతీయ అమరి కను ధ్వంసం చేసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నారు. ఆయన చర్యలు దేశాన్ని 1930నాటి ఆర్థిక మాంద్యం రోజులకు తీసుకెళ్లినా ఆశ్చర్యం లేదని పలువురి మాట. 1930 జూలైలో నాటి అధ్యక్షుడు హెర్బర్ట్ హూవర్ స్మూట్%-%హాలీ ట్యారిఫ్ చట్టాన్ని తీసుకురావటంతో అమెరికా దిగుమతులు 67 శాతం పడిపోయి .

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఏపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా



# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి!

సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷-కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి.



## దయచేసి ఆ భూములను కాపాడండి

### సిఎం రేవంత్‌కు రేణూదేశాయ్ వినతి

కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యవరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రెటీ-లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ’ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం ఐఈ÷ఖ భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను. కానీ నా పిల్లలు అలాగే మన అందరి పిల్లలకు ఆక్సిజన్ అలాగే త్రాగునీరు కావాలి. ఆవును మాకు అభివృద్ధి కూడా కావలి, మాకు ఐటి పార్క్బ, భారీ భవనాలు, వరల్డ్ క్లాస్ సదుపాయాలు కావాలి. కానీ ఈ 400 ఎకరాల ప్రకృతిని, ఫారెస్ట్ ను ధ్వసం చేయకుండా ఆపడానికి మీకు ఏదైనా అవకాశం ఉంటే వెంటనే ఆపేయండి. మీరు పరిపాలిస్తున్నఈ రాష్ట్ర సిటిజన్‌గా అడుగుతున్న ఏదో ఒకటి చేయండి. మన దగ్గర ఎన్నో ఇతర భూములు ఉన్నాయి. మీరందరు నాకంటే ఏంతో సీనియార్స్. మీకు నాకంటే ఏంతో అనుభవం ఉంది. ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇందులో నా స్వార్థం లేదు. ప్లీజ్ ఒకసారి ఆలోచించండి. గతంలో జరిగిన అబివృద్ధి వలనే ఈ రోజు మనం ఇక్కడ ఉన్నాం. కానీ ఆ 400 ఎకరాలు దయచేసి వదిలేయండి. ఒక తల్లిగా అభ్యర్థిస్తున్నాను సదరు అధికారులు ఈ విషయంలో మరోసారి ఆలోచించండి.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్

### ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం

### వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ



భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు-, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

# రైతులు నేరుగా రైతుబజార్‌లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు

## మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం

## 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున:నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ప్లాట్ ఫాం షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ కార్పొరేటర్లు రైతులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బివిఆర్ఐటిలో హ్యాక్ఫినిటీ 2025 హ్యాకథాన్ కార్యక్రమం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ హత్నూర ప్రతినిధి ఏప్రిల్ 03:** నర్సాపూర్ సమీపంలో బి వి ఆర్ ఐటీ కళాశాలలో జాతీయ స్థాయి 24 గంటల హ్యాక్ఫినిటీ 2025 హ్యాకథాన్ కార్యక్రమాం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అధితులగా హాజరైన క్వెస్ట్ డైయాగ్నిస్టిక్స్ డైరెక్టర్ ప్రవీన్ కుమార్, నంది మరియు లీడ్ సొల్యూటెన్ ఆర్కిటెక్ట్ మల్టీపర్తి సత్యప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగునంగా నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అప్పుడే మంచి ప్యాకెజిలతో ఉద్యోగాలు సాధించగలరన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాఫ్టవేర్ పరిశ్రమల్లో ఆధునిక కాలానికి ఆర్టిఫిషిల్ ఇంటెలిజెన్స్ ఎలా ఉపయోగపడుతుంది అని వివరించారు. శ్రీ విష్ణు ఎడుకేషనల్ ఇండస్ట్రీ రిలేషన్ డైరెక్టర్ సతీశ్ పరుచూరి మాట్లాడుతూ ఇండస్ట్రీకి సంబందించిన ఉద్యోగాల కల్పన ఎలా ఉంటుందో వివరించారు. ఏఐడీఎస్ హెచ్ఓడీ మాట్లాడతూ హ్యాకథాన్ యెక్క ప్రామాన్యత మరియూ 129 టీములు వివిధ డొమైన్లు లో సుమారు గా 516 మంది పాల్గొనడం గొప్ప విషయం అని చెప్పారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 03(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంనవమ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్థానిక శ్రీ రామలింగేశ్వర ఆలయంలో గోడపత్రికను ఆవిష్కరించి, అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణము చేయుటకు సన్నహాలు జరుగుచున్నవి. గ్రామ భక్తులు గ్రామేతర భక్తుల విరాళాలతో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవము అంగరంగ వైభవముగా జరుపుటకు సన్న హాలు జరుగుచున్నవి. భక్తుల అభి ఇష్టం దాతల సహకారం తో రామాలయం ముందు ద్వారపాలకుల విగ్రహాలు శివాలయం ప్రక్కన పార్వతీదేవి విగ్రహం ప్రతిష్టించటం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్, పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ పూజారి దేవరకొండ హరికృష్ణ చార్యులు, సభ్యులు మ%శీ%దు గుల బాలకృష్ణ, మోగుదాల సత్తయ్య గౌడ్, వీరమల్ల ఓంకార్ గుప్తా, తెలంగాణ బిక్షం, ఏపూరి సతీష్, పాశం కృష్ణ యాదవ్, రాసాల యాదయ్య సాగర్, బాకార%శీ% నాగరాజు సాగర్, పాలకూరల గిరి గౌడ్, పాలకూర సతీష్ గౌడ్, పాలకూర యాదగిరి గౌడ్ (సూర్య) ఇడుకుల సురక్షితం గుప్తా, ఏపూరి గోపాలు, దీటి నరసింహ,ఏర్పుల సైదులు, ముత్యాల చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## హైదర్‌గూడ చౌరస్తాలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డిలు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో హైదర్‌గూడ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డిలు పాల్గొన్నారు. దొడ్డు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య నిజాంతో పోరాటం సాగిస్తూ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేస్తూ అమరుడైయ్యారన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకోని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, విజయ్‌కుమార్, ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు నర్సింహ్మా, జయానంద్‌రెడ్డి, నల్లింగ్ రమేష్, కిరణ్‌చారి, కిట్టు, రాజు, రావుల జగన్, వెంకట్‌రెడ్డి, విశాల్‌శర్మ, బాలకష్ణ, శశికాంత్. విజయ, స్వామి, ముఖేష్, అనురాధ, సతీస్, శ్రీను, శ్రీశైలం, శివ, రాము, కె.ప్రసాద్, బీట్కూరి శ్రీనివాస్, కాడెం నర్సింగ్‌రావు, నల్లింగ్ రాజు, ఆనంద్, రాంబాబు, ధనుంంజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేలకొండపల్లి అనాసాగరం కట్టుకాసారం గ్రామాలలో బుధవారం ప్రారంభించారు. నేలకొండపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గోపి ఇన్చార్జి నవీన్ బిజినెస్ మేనేజర్ సందీప్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అందని మద్దతు ధర... కష్టాన్ని దోచుకుంటున్న రైస్ మిల్లర్స్

### క్వింటాకు 2200 రూపాయలకే ధాన్యం కొనుగోలు

### మనోవేదనకు గురవుతున్న రైతులు

### పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం..

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మిర్యాలగూడ: మిర్యాలగూడ అత్యధిక రైస్ మిల్లులు ఉన్న ప్రాంతం అయినప్పటికీ రైస్ మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి రైతులు ఆరుకాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి రైస్ మిల్లులలో కనీసం మద్దతు ధర అందకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్నంలోనీ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన బిసి యువజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మిర్యాలగూడ చుట్టుపక్క ప్రాంతాల్లో వ్యవసాయదారులు అందరు మిర్యాలగూడలో రైస్ మిల్లులకు ధాన్యం అమ్మడం జరుగుతుంది.. అయితే గతంలో ధాన్యానికి 2700 ధర పలికినప్పటికీ నేడు మాత్రం 2200 మాత్రమే ధాన్యానికి ధర చెల్లిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న రైస్ మిల్లుల యజమాన్యం వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారి. రోజు వారీగా ధాన్యం ధరలు తగ్గిస్తున్న కూడా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మార్కెట్లో బియ్యం ధర 6000 రూపాయలు పలుకుతున్నప్పటికీ రైతు దగ్గర దాన్యం మాత్రం 2200 కి మాత్రమే కొనుగోలు చేయడంతో రైతుల కష్టానికి ప్రతిఫలం లేకుండా పోయింది అని అన్నారు. రైతు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన అత్యధిక పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తే చివరకు రైతుకు మద్దతు ధర అందకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం రైతులు పండించిన దాన్యంకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో దాసరాజు, సిద్ధం రాజు, నాయిని

## నాంపల్లి లో నేడే సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం

### సన్న బియ్యం పంపిణీ ప్రారంభించనున్న ఎం ఎల్ ఏ రాజగోపాల్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేయడం లో భాగంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ నెల 4 వ తేది శుక్రవారం ఉదయం 11.30 గంటలకు నాంపల్లి లో సన్న బియ్యం కార్యక్రమం ను లాంఛనంగా ప్రారంభిస్తారు. సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వస్తున్నందున మండలంలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు అధిక సంఖ్యలో నాంపల్లి కి సకాలంలో చేరుకొని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# రాజుల సొమ్ము రాళ్ళపాలు అన్నట్లుగా తెలంగాణ సొమ్ము

## కేసిఆర్ కుటుంబం పాలు

## ఆ కుటుంబ ఆస్తులపై హైడ్రా చర్యలు చేపట్టాలి

## బత్తుల సోమయ్య



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాష్ట్ర సీనియర్ జర్నలిస్టు మోహనైరాగి డిజిటల్ మీడియా రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఆర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పించి, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల వివరించుతూ వాటి పరిష్కారం కోసం ఏప్రిల్ 13వ తేదీన హైద్రాబాద్ సోమాజిగూడలో జరిగే సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడుతూ అనేక దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష వివిధ రకాల పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు ఎన్నో బలిదానాలతో ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ద్రోహుల పాలిట వరంగా, కేసిఆర్ కుటుంబానికి ఉ పాధిగా ఉద్యమకారులకు ఊరి కోయ్యాలగా దాపరించిందని, గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏమి జరిగిందో సామాన్య ప్రజలకు సైతం అర్ధం కావటంతో తగిన గుణపాఠం చెప్పారు. కేసిఆర్ ప్రజా వ్యతిరేక ఆ ప్రజాస్వామిక పోకడలు సహించలేని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను చూసి అమరవీరుల తల్లిదండ్రులు ఉద్యమకారులు సంబ్బండ వర్గాల ప్రజలు గంపగుత్తగా ఓట్లు వేసి రెవంత్రెడ్డి నేతృత్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోచ్చారు. సియం రెవంత్రెడ్డి తన ఏడాదిన్నర పాలనతో తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల తల్లింద్రదులకు చేసిన వంచెనను కేసిఆర్ పాలన తీరును తలపిస్తుంది. హామీల అమలు లేదు, ఉద్యమకారుల ఊసే లేదు, మంత్రులు సైతం మాట్లాడటం లేదు. ఎంత సేపు ఉన్న కేసిఆర్ ప్రభుత్వం, కేసిఆర్ కుటుంబం అనేక కబ్జాలు చేసారని, రాష్ట్ర కజానను దోచుకునాన్నరని పదే పదే చేబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై హైడ్రా తరహ చర్యలు చేపట్టి ఆ భూములను స్వాధీనం చేసుకొని తెలంగాణ ఉద్యమకారులకు జర్నలిస్టు మిత్రులకు అర్హత ఉన్న ప్రజలకు భూ పంపినికి స్వీకారం చుట్టాలని లేదా ఈ రెండు సంత్సరాల నుండి ఏ విధంగానైతే నిర్లక్ష్యంగా ఉంటున్నారో, అదే విధంగా ఇక ముందు కూడ కొనసాగితే పార్టీలు వెరైనా పాలకుల బుద్ధులు ఓకే విధంగా ఉంటాయని రెవంత్రెడ్డి భావించకుండా జూన్ 2 తారీకు వరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు. ఎక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అట్లాగే ఉద్యమకారులకి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో పెట్టిన విధంగా 250 గజాల ఇంటి స్థలం దాని నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు అమరవీరుల తల్లిదండ్రులకు 25000 రూపాయల పెంక్షన్ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో కేసిఆర్ కుటుంబానికి ఏ శిక్ష ఐతే పడిందో కాంగ్రెస్ పార్టీకి కూడ అదే శిక్ష పడుతుందని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెఎసి రాష్ట్ర నాయకులు వేముల యాదగిరి, ఖమ్మం జిల్లాఅధ్యక్షులు అంబాల రామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి భిక్షం, తీగల రాములు, తునికిపాటి చారి,ఫ్రకుద్దిన్, ఉలంగి పద్మ, తెళ్ళూరి వెంకటేశ్వర్లు, కర్రి ముత్తయ్య, మంద. వెంకటేశ్వర్లు, పాలకుర్తి కృష్ణ,బొల్లికొండ పాపయ్య, ఆశోక్ సింగ్, కుక్క సత్యం, పెద్దపాక విజయ్, రాంమాంజనేయులు, వడియా రాజేష్‌నాయక్, ఉళ్ళోజు వెంకన్న, లంజపల్లి రామస్వామి, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, కాలింగ్ గురవయ్య, జంపాని ఆంజయ్య తదితర ఉద్యమ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.



# కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 98 వ జయంతి

**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య కురుమ 98 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నర్రి వెంకన్న కురుమ,మండల అధ్యక్షులు మంగ మల్లేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి కోడూరి అశోక్ కురుమ, కోశాధికారి మంగ పర్వతాలు కురుమ, ఉపాధ్యక్షులు మంగ వెంకటేష్ కురుమ, ఉపాధ్యక్షులు బర్ల నరసింహ కురుమ,గణం అంజయ్య కురుమ, నర్రి నరసింహ కురుమ,సహాయ కార్యదర్శి నరి వెంకటేష్ కురుమ,చెరుకుపల్లి సత్తయ్య కురుమ, చెరుకుపల్లి బీరయ్య కురుమ,నీళ్ల లింగస్వామి కురుమ,కోడూరి నరసింహ కురుమ,నర్రి జంగయ్య కురుమ,నర్రి మహేందర్ కురుమ,నర్రి మల్లయ్య కురుమ,రావుల ఎల్లప్ప కురుమ,గౌరిగిరాజు కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4వ తేదీన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాస్‌లు



గండిపేట్(క్రైం మిర్రర్):రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతీ (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో ఈ శుక్రవారం, ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 5 నుండి 6 గంటల మధ్య పద్మశాలి పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ క్లాస్ నిర్వహించబడుతుంది. ఈ శ్రేణి కార్యక్రమం ప్రభుత్వ ఉద్యోగి, అనుభవజ్ఞుడైన అకౌంట్ మేనేజర్ చంద్రశేఖర్ ద్వారా నిర్వహించబడుతుంది. విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఏ గ్రూప్ ఎంచుకోవాలో, ఇంటర్ తర్వాత ఏ కెరీర్‌లో అడుగు పెట్టాలో అనే అంశాలపై ఆయన సమగ్ర మార్గదర్శనం అందించనున్నారు. ఈ క్లాస్ 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులందరికీ చాలా ఉపయోగకరంగా మారేలా ఉంటుంది. విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత స్పష్టంగా తెలుసుకుని, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ క్లాస్ ఎంతో సాయపడుతుంది. ఈ క్లాస్ పూర్తిగా ఉచితమైనది కావడంతో, అందరికీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వివరాలు తెలుసుకోవడం కోసం 7075364515 నంబరుకు సంప్రదించవచ్చు. సేవా భారతి (కిషోరి వికాస్ యోజన) పరివేశాక్ కులు ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరాలను తెలియ చేస్తారు. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తును ఒక సానుకూల మార్గంలో ఆకర్షించి, కొత్త అవకాషాలను తెరవడంలో కీలక పాత్ర పోషించనుంది.

# మంత్రి పొంగులేటి ఇంటి ముట్టడికి విద్యార్థి సంఘాల యత్నం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములు పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరముందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మస్తాన్ అన్నారు. ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ నుంచి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఇంటి ముట్టడికి వెళ్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూములు వేలం ఆపాల్సిందేనని డిమాండ్ చేశారు



# పెరుగుతున్న సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

## అధికారులు పరిష్కరించడంలో విఫలం

## గుడ్ మార్నింగ్ మణికొండలో బీఆర్ఎస్ నాయకుల వెల్లడి



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పెరిగిపోతున్న సమస్యల కారణంగా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణి కొండలో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేపకరణ నిమిత్తం సాయిరాం కాలనీలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలోని డ్రైనేజీ నీరంతా వచ్చి సాయిరామ్ కాలనీ వద్ద కలుసుకోని ముందుకు సాగుతున్నందు వల్ల ప్రతి ఇంటి వారు వారం వారం పని కట్టుకోని డ్రైనేజీ క్లీన్ చేయించుకోవాల్సి వస్తుందని వాపోయారు. వీధి దీపాలు గత చాలా రోజులుగా వెలగడం లేదని పర్యవసానంగా వయోజనులు చీకట్లో క్రింద పడడం కూడా జరుగుతుందన్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన ప్రయోజనం లేదని తెలిపారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. పని బాలికపై వీధి కుక్కల దాడి చేయబోగా ప్రత్యక్షంగా చూడడం బాలికను కాపాడడం జరిగిందన్నారు. ఎండా కాలం రాక ముందు నుంచే నీటి ఎద్దడి మొదలైందన్నారు. వేళ పాలా లేకుండా కేవలం అరగంట సేపు మాత్రమే మంచినీటిని సరఫరా చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వీధులను శు భ్ర పరచడానికి సపాయి కర్మచారులను వారం రోజులకు ఒక మారు పంపడం వలన వీధి మొత్తం చెత్తతో నిండి ఉంటుందన్నారు. ఎగుడు, దిగుడు రహదారులతో ద్వియక్ర వాహనాదారులు ఢీకోట్టుకుంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి స్థానికుల మోర ఆలకించి ప్రజా సౌకర్యార్థం పనులు సక్రమంగా చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, బుద్దోలు బాబు, మాల్యాద్రినాయుడు, శ్రీనివాస్‌చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బండమీది మల్లేస్, భానుచందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, రమణమూర్తి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం

## పిఎసిఎస్ చైర్మన్ గట్టు పల్లి నర్సిరెడ్డి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ గట్టు పల్లి నర్సిరెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు, కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సీజన్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి మండల రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా త్వరలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతునందున రైతులు వరి ధాన్యం తాలు, మట్టి పెల్లలు లేకుండా, పొలాల వద్దనే వరి ధాన్యాన్ని ఆర బెట్టుకొని రావాలని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ రావాలంటే రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. అదేవిధంగా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని, త్రాగునీరు అందించవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు మండల వ్యవసాయ అధికారి శివకుమార్, వైస్ చైర్మన్ సత్తయ్య, సంఘ సీఈఓ నితీష్, పాలకవర్గ సభ్యులు ఆదిరెడ్డి సతీష్, తావూరియా, వెంకటరెడ్డి, రాంబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** రాష్ట్రంలో రైతుల అభివృద్ధే ప్రాధాన్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) తెలిపారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గురువారం ఆయన ఆధ్వర్యంలో 1, 2, 3 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, “ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతనంగా ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ. 500 బోనస్ కూడా అందజేస్తున్నాం” అని తెలిపారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, దేశంలోనే తొలిసారిగా రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేసి చూపించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డీ.స్కై ల్యాబ్ నాయక్, పొదిల శ్రీనివాస్, కె.బసవయ్య గౌడ్, ఎస్కే జిందా, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటకృష్ణ, ఎంఏవో డి.సైదానాయక్, పిఎసిఎస్ అధ్యక్షులు బంటు శ్రీనివాస్, సంజీవరెడ్డి, జానకిరెడ్డి, రామకృష్ణ, సిఇఓ లచయ్య, సీపీఎం రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 4-4-2025 7





# భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రాన్ని సందర్శించిన ఎంజీఐటీ విద్యార్థులు

గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)కి చెందిన సీఎస్ఈ%-%ఏఐ అండ్ ఎంఎల్, కంప్యూటర్ సైన్స్, అండ్ ఇంజనీరింగ్(సీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) విభాగాలకు చెందిన 120 మంది విద్యార్థులు హైదరాబాద్ప్రగతినగర్లోని భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు సునామి, భూకంప అంచనా, విశ్లేషణ వంటి ముఖ్యమైన విషయాలలో అమూల్యమైన అవగాహనను సంపాదించారు. ప్రకృతి దుర్ఘటనలను ముందుగానే ఊహించడం కోసం ఆధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడుతున్నాయో తెలుసుకున్నారు. సమయానుకులంగా చేపల వేటదారుల జీవితాలను సురక్షితం చేయడంపై ప్రభుత్వ యత్నాలను ప్రదర్శించిన సమాచార కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి.చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ ఆధునిక పరిశోధనా పద్ధతులు, సమాజ సేవకు కట్టుబడిన విధానం విద్యార్థులకు ఆకర్షణీయంగా నిలిచాయన్నారు. ఈ వర్క్షాప్లో, ప్రదర్శనలలో విద్యార్థులు పాలుపంచుకోవడం ద్వారా పర్యావరణ నిర్వహణలో ఓసీనోగ్రఫి ప్రాముఖ్యతను మరింతగా అర్థం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు జి.చంద్రమోహన్రెడ్డి, టి.వి.రజినికాంత్, ఎం.రమాబాయి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మామిడిపల్లి జంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా కురుమ సంఘం నాయకులు నివాళులు అర్పించారు..

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్**

## ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూస్తున్నాం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గోకరిసురేష్గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్గౌడ్ అన్నారు. 18వ డివిజన్ ఫార్చ్యూన్ మేడ్ హౌస్ కాలనీలో డ్రైనేజీ సమస్య తలెత్తడంతో మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను పరిశీలించారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు కాలనీలు, బస్తీలలో పర్యటనలు చేపడుతున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న రవిస్ బ్రిలియంట్ స్కూల్ లో స్పేస్ ఎక్స్ పో

గండిపేట్(క్రైం మిర్రర్): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్, కెఐ ల్యాబ్ సహకారంతో కాటేదాన్ శాంతినగర్లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఈ నెల 5వ తేదీన స్పేస్ ఎక్స్పో నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్.రజనీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్పోలో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావాల్సిన అద్భుతమైన అనుభవం లభించనుందన్నారు. విద్యార్థుల్లో సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్, మండల విద్యాధికారి కె.శంకర్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొంటారిన రజనీకాంత్ తెలిపారు.



## రాజీవ్ యువ వికాస్ ధరఖాస్తుల స్వీకరణ

గండిపేట్(క్రైం మిర్రర్):రాజేంద్రనగర్ సర్కిల్లోని మైలర్ దేవ్ పల్లి వార్డులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో, డిప్యూటీ పాలిసీ అధికారి (డిపిఓ) స్వాతి గారు రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించిన దరఖాస్తులను యువత నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా, డిపిఓ స్వాతి మాట్లాడుతూ, "రాజీవ్ యువ వికాస్ పథకం యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది" అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా, యువతకు ఉపాధి అవకాశాలు అందించడమే కాకుండా, వారి స్వయం సహాయ సంస్థల ఏర్పాటుకు కూడా అనువుగా ఉంటుంది. ఈ దరఖాస్తులు ఈ నెల 14వ తేదీ వరకు స్వీకరించబడుతాయని డిపిఓ స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓ విజయేంద్ర, ఆర్పీలు, తిరుపతమ్మ, నవనీత, నిర్మల, ప్రేమిల, యశోద, మరియు ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

## మణికొండలో ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మణికొండ బీరప్ప మల్లన్న దేవాలయ ప్రాంగణం ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి.జైహింద్రావు, వైస్ చైర్మన్ శ్రీరాములుచిన్న, ఉపాధ్యక్షులు జె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మణ కోశాధికారి సి.బీరప్ప, ఉపకోశాధికారి డి.కష్ణ, సభ్యులు బి.ఆంజనేయులు, బి.సదానంద్, జి.చంద్రప్రకాష్, బి.శివకుమార్, జె.సందీప్, డి.మహేందర్, వి.మధు, డి.శ్రీనివాస్, శేఖర్, ఎన్.బి.శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తా

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు కృషి చేస్తానని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి సూచించారు. హైదర్షాకోట్ శాంతినగర్ కాలనీ మహిళలు వారి నీటి సమస్యపై ఆయనను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు సరిపడా నీటిని అందించేలా అధికారులతో చర్చలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్రావు తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్లో కురిసిన వర్షం



**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం తేలికపాటి వర్షం కురిసింది. హుడా కాలనీలో నీరు మోకాళ్లలోతు చేరాయి. కార్లటైర్లు మునిగిపోవడంతో పాటు ద్విచక్ర వాహనాలు సైతం సగం వరకు మునిగాయి. దీంతో పాదాచారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తేలికపాటి వర్షానికే ఇలా ఉంటే భారీ వర్షం కురిస్తే ఎలా ఉంటుందో అని కాలనీల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రాజేంద్రనగర్ మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై నిలిచిన వర్షం నీటిని తొలగించాలని కోరుతున్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు ఆహ్వాన పత్రం అందజేత



గండిపేట్(క్రైం మిర్రర్): మహనీయుల జయంతి ఉత్సవాలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని బుద్వేల్ గ్రామ మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ ఇంద్రపాల్రెడ్డిలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో గురువారం వారిని కలిసి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహ్మామాదిగ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మాద్దిలేటి మాదిగ, గడ్డం సామెల్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్కుమార్, పంబాల రాజు, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్, బండారి సుదర్శన్, కోడూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

### హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు, మైలార్దేవ్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్





గండిపేట్(క్రైం మిర్రర్): దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు, మైలార్దేవ్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. మైలార్దేవ్పల్లి డివిజన్లోని బాబుల్రెడ్డినగర్లో కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య శోషిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని ఆయన త్యాగం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జట్రం కృష్ణ, కార్యదర్శి రామ్చందర్, ఉప్పల్ శ్రీను, మల్లేష్, అశోక్కుమార్, రాజ్కుమార్, ప్రవీణ్, సన్నీ, ఆనంద్, రఘు, రవి, శేఖర్, శంకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చందన చెరువు కట్టపైన గల దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ దాతలు మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్పకుర్మ, సిద్దల పద్మ అంజయ్య కుర్మ, సిద్ధల లార్డ్స్ బీరప్ప కుర్మ, సిద్ధల మౌనిక శ్రీశైలం కుర్మ, జిల్లెల్గుడా పెద్ద కురుమ సిద్దాల భరత్ కుర్మ, మీర్పేట్ కురుమ సంఘం ఎక్స్ అధ్యక్షుడు సిద్దాల మహేష్ కురుమ, సిద్దాల జంగయ్య కురుమ, బొడ్డు సత్తయ్య కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ, అచ్చినీ అంజయ్య కురుమ, అచ్చినీ జగదీష్ కురుమ, చినిగి రమేష్ కుర్మ. చినింగ్ బాలప్ప కురుమ, అచ్చినీ బాబు కురుమ, సిద్ధల నరసింహ కురుమ, సిద్దాల చిన్న జంగయ్య కురుమ, అచ్చినీ సురేష్ కుర్మ, సిద్దాల కృష్ణ కురుమ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జిల్లెల్గుడా కురుమ సభ్యులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీ లను కలిసిన రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ





గండిపేట్(క్రైం మిర్రర్): కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ లను గురువారం టీ కాంగ్రెస్ నేతలు ప్రత్యేకంగా కలుసుకున్నారు. టీ కాంగ్రెస్ నేతల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ లను కలిసి పలకరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ లతో పాటు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితర ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు తెలంగాణ అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. బిసి పోరుబాట సందర్భంగా ఢిల్లీకి వచ్చిన నేపథ్యంలో పలు నేతలను కలుసుకున్నట్టు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.



# స్వర్గీయ సోమ జగన్నాధం గుప్తా జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన సోమ శ్రీనివాస్ గుప్తా

**గండిపేట్: (క్రైమ్ మిర్రర్ )?:** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ సోమ శ్రీనివాస్ గుప్తా తండ్రి, స్వర్గీయ క్రీ "శే" సోమ జగన్నాధం గుప్తా జ్ఞాపకంగా బాబుల్ రెడ్డి నగర్ కాలనీ లో వారి స్వగృహంలో జీహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు గురువారం కుటుంబ సభ్యులు అందచేశారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ: ఈ కార్యక్రమం మా తండ్రి స్వర్గీయ క్రీ 'శే' సోమ జగన్నాధం గుప్తా జ్ఞాపకాన్ని చేసే విధంగా జరిగిందని నేను ఎంతో ఆనందంగా భావిస్తున్నాను. మా కుటుంబం తరపున, మేము ఎప్పటికప్పుడు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని అనుకుంటూ, ఈ చిన్న జ్ఞాపకార్థ కార్యక్రమాన్ని నిర్వహించాం. పారిశుద్ధ్య కార్మికులు తమ సేవలకు సరైన గుర్తింపును పొందాలని మరియు వారి కష్టాలన్నీ కొంతమేరా తగ్గించే విధంగా ఈ నూతన వస్త్రాలు అందిచమన్నారు. మా జ్ఞాపకాన్ని గౌరవించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

**మాజీ కౌన్సిలర్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది. పారిశుద్ధ్య కార్మికుల మనోబలాన్ని పెంచడం, వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం చాలా అవసరం. సోమ శ్రీనివాస్ గుప్తా తండ్రి గౌరవప్రదమైన వ్యక్తిగా మా ప్రాంతంలో ప్రముఖ పాత్ర పోషించారు. వారి జ్ఞాపకార్థం ఇలా మనం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, అశోక్ కుర్మా, సోమ సందీప్, గట్టు ఆంజనేయులు, వనపర్తి ఆంజనేయులు, పి జగన్నాథ్, ఎస్ హనుమంత్, కిషోర్, రమేష్, పూజారి రవి తదితరులు పాల్గొన్నారు.



# హర్షవర్ధన్ విజయానికి ప్రోత్సాహం

**యువ ప్రతిభను గౌరవించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన యువ ప్రతిభాశాలి పునాటి హర్షవర్ధన్ టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పరీక్షలో 6వ ర్యాంకు సాధించి పట్టణ గౌరవాన్ని పెంచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేకంగా హర్షవర్ధన్‌ను వారి నివాసానికి వెళ్లి అభినందించారు. హర్షవర్ధన్ సాధించిన గొప్ప విజయాన్ని ప్రశంసించిన భాస్కర్ రావు, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, మరిన్ని విజయాలను అందుకోవాలని సూచించారు. శాలువాతో సత్కరించి, ప్రోత్సాహంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, పద్మశెట్టి కోటేశ్వర రావు, బీఆర్ఎస్ 1వ వార్డు ఇన్‌చార్జి పునాటి లక్ష్మీనారాయణ, కొత్త మర్రెడ్డి, కుర్ర పకీర నాయక్ తదితరులు పాల్గొన్నారు. భాస్కర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి యువతకు పూర్తి సహాయ సహకారాలు అందుతాయని వారు అభిప్రాయపడ్డారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, నలుగురు వ్యక్తులు పరార్**

**24,600 నగదు,2 బైక్స్, 3 స్మార్ట్ ఫోన్స్ స్వాధీనం**

**మండల ఎస్ఐ ఎస్.కృష్ణయ్య**



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడి, ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, నలుగురు వ్యక్తులు పరారులో ఉన్నట్లు మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య తెలిపారు.. గురువారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలం పరిధిలోని అభంగాపురం గ్రామ శివారులో గురువారం సాయంత్రం కొంత మంది వ్యక్తులు పేకాట (అందర్ బాహర్) ఆడుతున్నారన్న సమాచారం రావడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి ఒక్కసారిగా రైడ్ చేయగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన వారి నుండి 24,600 రూపాయల నగదును, రెండు మోటార్ సైకిల్ మరియు మూడు స్మార్ట్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. పోలీసు వారి రాకను గమనించి ముందే నలుగురు వ్యక్తులు పారిపోవడం జరిగిందని ఇట్టి వ్యక్తుల అందరి పైన కేసు నమోదు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

# అత్తాపూర్‌లో మైనర్ బాలుడి దారుణ హత్య





గండిపేట్(క్రైం మిర్రర్): గండిపేట్,వెలుగు: ఓ మైనర్ బాలుడిని బండరాళ్లతో కొట్టి హత్య చేసిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గోల్డెన్ సీటీ హసన్‌నగర్ ప్రాంతంలో రఫిక్ కుటుంబ సభ్యులతో పాటు నివాసం ఉంటున్నాడు. అతడి కుమారుడు రహీం(14) ఇంటి వద్దే ఉంటున్నాడు. స్థానికంగా ఉన్న పిల్లలతో కలిసి ఆవారాగా తిరగడంతో పాటు గంజాయి తాగుతూ ఇతరులతో గొడవ పడుతూ ఉంటాడు. గురువారం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన రహీం అతని స్నేహితులతో కలిసిన నేపథ్యంలో జరిగిన ఘటనలో గొడవకు దారి తీసింది. ఈ ఘటనలో మైనర్ బాలుడు తలపై బండరాయితో కొట్టి హత్య చేసి పారిపోయారు. మృతుడి తండ్రి రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నిర్దేశించిన కొలతలను బట్టి గ్రామస్తులు ఉపాధి హామీ పనులను చేయాలి..!

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య..!**

**పులు మామిడిలో 2025-26వ సంవత్సర ఉపాధి హామీ పనులు ప్రారంభం..!**

క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. గురువారం నవాబ్ పేట్ మండలం పులు మామిడి గ్రామంలో 2025-26వ సంవత్సరంలో జరిగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులను కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన కూలీలకు ఉపాధి లభించడమే కాక భూగర్భ జలాలు నిల్వ ఉండటానికి దోహద పడుతుందని చెప్పారు. గ్రామస్తులు ఉపాధి హామీ పనులను నిర్దేశించిన కొలతలను బట్టి చేయాలని అన్నారు. ప్రతిరోజు విధిగా కూలీ పనులకు వచ్చి హాజరు శాతాన్ని నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకం ఏప్రిల్,మే,జూన్ నెలలు ఎంతో కీలకమని, పనులేవి లేక పెద్ద మొత్తంలో కూలీలు ఖాళీగా ఉండే సమయమని గుర్తు చేస్తూ, ప్రతి గ్రామపంచాయతీలో అవసరమైన పనులను గుర్తించి ప్రతి ఒక్కరికీ పని దినాలు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య,ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# భూస్వాముల తుపాకీ తూటాలకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య...!

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్...!**

**కలెక్టరేట్ కార్యాలయంలో దొడ్డి కొమరయ్యకు అధికారుల నివాళులు...!**



**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూస్వాములు,దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతిని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,డిబిసిడిఓ ఉపేందర్,డీఎస్సీడిఓ మల్లేశం,డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డిలతో కలిసి రెవిన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ జ్యోతి ప్రజ్వలన గావించి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసముందని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టుకొని విసునూరు దొరల ఆగడాలను అరికట్టించడంలో ముందు వరసలో ఉండి పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు,భూస్వాముల తుపాకీ తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ చెప్పారు.. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఏబిసిడిఓ భీమ్ రాజ్, ఏఎస్ డబ్ల్యూఓ శుక్ర వర్ధన్ రెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వ్యవహారంపై రాష్ట్ర ప్రగతి భవన్ ముట్టడానికి ప్రయత్నించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు ప్రణయ్ ని ఉదయం అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్**

# పవన్ కళ్యాణ్‌తో నాగబాబు భేటీ

## అన్నకు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాగబాబుకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబు.. ఏప్రిల్ 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు మధ్యాహ్నం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి అన్నయ్య, వదిన ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత పై దరఖాస్తులు స్వీకరణ..

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమలు చేయనందున యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, మందోళ్ళ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సప్పిడొల్ల గూడెం, తూర్పుగూడెం గ్రామాలలో 10, 11 బూత్ అధ్యక్షులు నెట్టు అంజయ్య, సప్పిడి ప్రశాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రజల నుండి ప్రజాభిప్రాయ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చనందున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మొదటి విడతగా చేయూత పథకం 2000 రూపాయల నుంచి 4000 రూపాయలు, మహ లక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ప్రతి ఒక్క మహిళకు అందించాలని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల అధ్యక్షులు కైరంకొండ అశోక్, చినుకని మల్లేష్ యాదవ్, నాయకులు బోయ సంజీవ, ఇందిర, బిజేవైఎం నాయకులు దిండు భాస్కర్, కాయితి ముత్యాలు, కొండూరి వికాస్, కిసాన్ మోర్చా నాయకులు మునగాల వెంకట రెడ్డి, సుర్కంటి మోహన్ రెడ్డి, యాట సత్తయ్య, పగిళ్ల అంజి రెడ్డి, కాటం లింగస్వామి, పగిళ్ల వెంకటరెడ్డి, పగిళ్ల అనిల్ రెడ్డి, యాట రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం



గండిపేట్:ట క్రైమ్ మిర్రర్ ఊబండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగని రవికుమార్ నియమితులైన సందర్భంగా, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి, నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకులు, బండ్లగూడ జాగీర్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు, బండ్లగూడ జాగీర్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ క్రియాశీల సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, బిఆర్ఎస్ పార్టీకి దీక్ష, దక్షతతో అంకితభావంతో సేవలందిస్తానని హామీ ఇచ్చారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

# శ్రీ రాములోరి కల్యాణానికి తలంబ్రాలు సిద్ధం..

### దేవాలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు బొబ్బిళ్ళ మురళి



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఉత్సవం ఏర్పాట్లలో భాగంగా గురువారం దేవాలయంలో మహిళా భక్తులచే తలంబ్రాలు వడ్లు వలిచే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ...రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు వలిచే కార్యక్రమంలో పాల్గొని తలంబ్రాలు తయారు చేయడం మాకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్, వర్కాల రవి గౌడ్ ,వెన్ రెడ్డి సంధ్య, కడారి కల్పన, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, వర్కాల వెన్నెల రవి గౌడ్, కామిశెట్టి శ్రీదేవి, గుర్రం విమలమ్మ, చింతల విజయలక్ష్మి, వర్కాల మంజుల, బొడ్డు నిర్మల, వీసం నిర్మల, గర్దాసు లక్ష్మీ, సింగిరెడ్డి రజిత, డాక్టర్ మంచికంటి రాజేశ్వరి, దాచేపల్లి లక్ష్మీ, ముటుకులోజు శామంత, ముటుకులోజు నీరజ, సురోజు రాణి, సువర్ణ లక్ష్మీ, అనూష, రమాదేవి, బొబ్బిళ్ళ జ్యోతి, బొబ్బిళ్ళ అనూష, కామిశెట్టి కావ్య, మామిడి వెంకటమ్మ, జోర్రీగల లక్ష్మీ, చింతల రాణి, వైశ్యరాజు భవాని, ఉల్లగంటి లక్ష్మీ, జొన్నదల రమాదేవి, సొల్లేటి పద్మ, శాలిని, అశ్విని, వనం అర్చన, గడ్డిపాటి విజయలక్ష్మీ, జూకంటి రేవతి, దేవాలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్, వర్కాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

## క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు..ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం

## దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత.. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమంద్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను

మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్ధాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు

రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

# కొడిమ్యాల రేషన్ షాప్ లో ప్రధానమంత్రి ఫోటోతో ఉన్న ఫైలక్సీలు ఎవరు ఎవరు చెప్తే తొలగించారు.

### గరీబ్ కల్యాణ్ యోజన' కింద

### కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తూ ఉంటే రేషను దుకాణాల్లో ప్రధాని మోదీ ఫోటో ఎందుకు పెట్టరంటూ...?

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** రేషను బియ్యానికి కేంద్ర ప్రభుత్వం రూ. 10 వేల కోట్లకు పైగా సబ్సిడీ ఇస్తూ ఉంటే రాష్ట్రం కేవలం రెండు వేల కోట్లు మాత్రమే ఇస్తున్నదని, ఏ ప్రభుత్వం గొప్ప . ప్రతీ రేషను కార్డుపై ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఇచ్చే స్కీమ్ను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి (ఉగాది పండుగ రోజున) లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకాన్ని ఉద్దేశిస్తూ కోడిమ్యాల మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ సెంటర్ గవర్నమెంట్ స్టేట్ గవర్నమెంట్ వాటా గురించి ప్రజలకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలను స్థానిక అధికారులు తొలగించడం జరిగింది.సన్నం బియ్యం స్కిం గురించి కొడిమ్యాల గ్రామంలో ని ప్రజలకు ప్రెస్ నోట్ ద్వారా ఈ స్కిం కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక వ్యక్తి ఎంత ఖర్చు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది వివరంగా చెప్పాలి? అలాగే ఎవరు చెప్పితే కొడిమ్యాల రేషన్ షాపుల వద్ద ప్లెక్సీలు ఎందుకు తీపించినరో అందులో తప్పు ఉంటే దానికి సంబందించిన జియో విడుదల చేయాలి అని కొడిమ్యాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వివాహిత బలవన్మరణం



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భార్యాభర్తల మధ్య వివాదం నెలకొని ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడిన ఘటన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గణేష్ నగర్ లో చోటు చేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన వాసుదేవరావు, భార్య కర్ర భారతి(27), భార్యాభర్తలిద్దరూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గణేష్ నగర్ లో చాలా కాలంగా నివాసం ఉంటున్నారు. భారతి, భర్త వాసుదేవరావు దివిస్ కంపెనీలో వర్కర్ గా పనిచేస్తున్నారు. మృతురాలి భర్త డ్యూటీ కి వెళ్లి ఇంటికి వచ్చినా తర్వాత భార్యాభర్తలు గొడవ పడ్డారు దీనితో మనస్థాపానికి గురైన కర్ర భారతి, భర్త ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త ఏ-షిఫ్ట్ డ్యూటీ కి వెళ్లి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి చూడగా తన భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి భర్త వాసుదేవరావు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, భారతి మృతికి సంబంధించిన ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సిఐ మన్మథ కుమార్ తెలిపారు.




# రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక ఇంటి పన్నులు వసూలు చేసి మొదటి స్థానంలో నిలిచిన తుక్కుగూడ మున్సిపాలిటీ

### తెలంగాణ రాష్ట్రంలోనే 11వ.స్థానంలో తుక్కుగూడ మున్సిపాలిటీ

### సిడిఎంఎ శ్రీదేవి చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న కమిషనర్ వాణి రెడ్డి


MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

ACHIEVERS CERTIFICATE

To Smt/Sri A.Vani Municipal Commissioner for his/her outstanding performance in collection of 88.03 % Property Tax during the financial year 2024-25 for Thukkuguda Municipality/Municipal Corporation

Commissioner & Director of Municipal Administration, Government of Telangana

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీ 2024-2025 ఆర్థిక సంవత్సరం కు సభందించి ఇంటి పన్నులు 88.03% వసూలు చేసి తెలంగాణ రాష్ట్రం లో 11వ స్థానం,రంగారెడ్డి జిల్లలో మొదటి స్థానంలో తుక్కుగూడ పురపాలక సంఘం నిలిచింది. 03.04.2025 గురువారం రోజున (%వీజుం=ఙ%)హైదరాబాద్ లో జరిగిన సమావేశములో సిడిఏంఎ శ్రీదేవిచేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మున్సిపాలిటీ ప్రజలు సకాలంలో చెల్లించే విధంగా మున్సిపల్ సిబ్బంది ఎంతో కృషి చేశారని అన్నారు. ఆర్థిక సంవత్సరం 2025-2026 కు సంభందించి ఇంటి పన్నులు 30.04.2025 వరకు చెల్లించే వారికి 5 శాతం (తగ్గింపు) వర్తిస్తుందని, మున్సిపాలిటీ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకొని ఇంటి పన్నులు చెల్లించాలని కమీషనర్ తెలిపారు.

క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం...

**నవాబ్ పేటలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిన చేవెళ్ల ఎమ్మెల్యే...!**

**సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...,**

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!**

క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి: పేదలకు సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రక నిర్ణయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించి అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన రూ.2,00,2320 లక్షల షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మికీ సంబందించిన 20 చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు.2013లో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరీబీ హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని,వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వివరించారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో,ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసంతో రూ. 5 లక్షల వరకు సబ్సిడీతో బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తామని,వాటిని వినియోగించుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ రాంరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,తహసీల్దార్ జయరాం,డైరెక్టర్లు నర్సింహా రెడ్డి,ఎండీ ఖదీర్,రాజశేఖర్ రెడ్డి,తలారి కుమార్,డీలార్ల సంఘం జిల్లా అధ్యక్షులు జుక్కరెడ్డి,విటలయ్య,మల్లేశం, రవీందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి,నాయకులు నాగిరెడ్డి,ఏసు దాస్,తదితరులు పాల్గొన్నారు.





# సన్న బియ్యం పంపిణీతో పేదలకు అండగా ప్రభుత్వం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) గురువారం ప్రారంభించారు. మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామం, వేములపల్లి మండలం రావుల పెంట గ్రామాల్లో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, నిరుపేదలకు తగిన పోషకాహారం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో రేషన్ బియ్యం అనర్హమైన వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉండేది. కానీ, ఇప్పుడు ప్రతి సామాన్యుడు తినగలిగే సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మేలు చేసిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలు, మధ్య తరగతి కుటుంబాలు అండగా ఉండేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నామని తెలిపారు.మిర్యాలగూడ నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్కూల్ ప్రారంభమైతే పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు.పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో దాదాపు రూ. 450 కోట్లతో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టుల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

## యాదాద్రి జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భూమి కోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని హైదరాబాద్ లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని యాదాద్రి జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ డిమాండ్ చేశారు. దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కురుమ సంక్షేమ సంఘం చౌటుప్పల డివిజన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కురుమ సంఘం నేతలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాదాద్రి జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ పాల్గొని కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో ప్రజల కొరకు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, మహిళల పై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఆనాడు ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య ముందుండి పోరాడి నిజం సైనిక రజాకార్ల తుపాకుల గుండ్ల కు ఎదురొడ్డి నిలిచి బలై సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచినతొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఆ విప్లవ వీరున్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరసింహ కురుమ, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కంకల కృష్ణ కురుమ, మండల అధ్యక్షులు కొండే శ్రీశైలం కురుమ, నాయకులు కడగంచి చలమందరాజు కురుమ, వల్లూరు భోగయ్య కురుమ, బచ్చ మల్లేశం కురుమ, నారి బాలరాజు, అచ్చని కృష్ణ, కంకల శేఖర్, కొండే నరసింహ, బాలం బాలక్రిష్ణ కురుమ, డోకె వెంకటేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూముల వేలం నిలిపివేయాలి

## స్వేరో స్టూడెంట్స్ యూనియన్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల పల్లి నరేష్



క్రైమ్ మిర్రర్ నాంపల్లి: గత నెల రోజులు గా హైదారాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి, ఆ భూమిలోని చెట్లను తొలగిస్తూ వన్య ప్రాణులకు నష్టాన్ని కలిగిస్తూ అడవిని విచ్ఛిన్నం చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో వేల ఎకరాలు ఉన్న హెచ్ సి యు కి సంభందించిన భూమినే వేలం వేయడం సరికాదని, రేపటి భవిష్యత్తు తరాల విద్యా పరమైన అవసరాలకై అధించాల్సిన భూమిని వేలం వేయడం సరికాదని తెలియజేసారు. విద్యార్థి లోకం, యువత మీ పాలనను చూస్తుందని తక్షణమే ఇట్టి పరమైన ఆలోచనను విరమించుకోవాలని లేని ఎడల రానున్న రోజుల్లో మీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని విలేఖర్ల సమావేశంలో డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కు వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 03(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని హైదరాబాదులో నీ వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించి పూల బొకె అందచేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ సానుకూలంగా స్పందించి తుర్కకాశ కార్మికుల సమస్యలపై రాబోయే చట్ట సభలలో నా గొంతు వినిపిస్తానని అదేవిధంగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి తుర్కకాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ కృతజ్ఞతలు తెలియజేశారు ....

# గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పాటించని పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తప్పవు

## దేవరకొండ డివిజన్ పంచాయతీ అధికారి జె శంకర్ నాయక్...



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** దేవరకొండ డివిజన్ పంచాయతీ అధికారి జె.శంకర్ నాయక్ గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో నాంపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణను కొన్ని వీధులు తిరిగి పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తడి, పొడి చెత్త వేరు వేరు గా సేకరించాలి అని, ట్రాక్టర్ ట్రాలీ లో రెండు భాగాలుగా ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తని సేకరించాలి అని సూచించారు. సిబ్బంది ఏలాంటి ఆఫ్రాన్ ధరించకుండా, విజిల్ వాడకుండా హడావుడిగా తూ తూ మంత్రంగా చెత్త సేకరణ జరుగుతుందని, ఇలాంటివి మళ్ళీ పున:రావృత్తం కాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు. ఏ గ్రామంలో అయినా విధులు సరిగ్గా నిర్వహించని కార్యదర్శుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వేసవి కాలంలో గ్రామాల్లో ఏలాంటి నీటి ఎద్దడి లేకుండా చూడవలసిన బాధ్యత ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి, ప్రత్యేక అధికారికి వుంటుంది అన్నారు.

# నూతన కళాకారుల తేజంగా డాక్టర్ మూసా ఆలీ ఖాన్

## సినీ ప్రముఖుల సత్కారం

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: ఉభయ రాష్ట్రాల్లో నటుడు, నిర్మాత, సామాజికవేత్తగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మూసా ఆలీ ఖాన్‌కు అరుదైన గౌరవం దక్కింది.సినీ పరిశ్రమకు ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి, ప్రముఖ నటులు జెమిని సురేష్, దిల్ రమేష్, జూనియర్ చంద్రబాబు నాయుడు, జూనియర్ పవన్ కళ్యాణ్, దర్శకుడు బాబ్జీ, మోడల్ సృజన, 'గుండమ్మ కథ' ఫేమ్ మోక్ష, 'జబర్దస్త్' నటులు, సినీ తారలు, వంశీ ఛానల్ అధినేత డాక్టర్ వంశీకృష్ణ, శ్రీ విఘ్నేశ్వర సొసైటీ శ్రీధర్ నాని, యాంకర్-మోడల్ నేహా, మౌనిక తదితరులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, "మిర్యాలగూడ నుంచి సినీ రంగంలో ఎంతోమంది ప్రతిభావంతుల్ని పరిచయం చేయడంలో డాక్టర్ మూసా ఆలీ ఖాన్ పాత్ర ఎనలేనిది. ఆయన కళాకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, అండగా నిలుస్తున్నారు," అని ప్రశంసించారు.డాక్టర్ మూసా ఆలీ ఖాన్ తనను గౌరవించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, "అవార్డులు, సత్కారాలు కేవలం గుర్తింపులు మాత్రమే. నిజమైన బహుమతి ప్రేక్షకుల ప్రేమ, కళాకారుల అభిమానం. ఇది నాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది," అన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188,